# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ మంగళవారం 08 ఏప్రిల్ 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 258

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు. జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు.



- కంచెగచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిటిషన్
- హెచ్‌సియూ విద్యార్థులపై కేసుల ఉపసంహరణ
- పోలీసులను ఆదేశించిన డిప్యూటి సిఎం భట్టి
- టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో మంత్రుల భేటీ





## కంచ గచ్చిబౌలి భూవివాదంపై 24కు విచారణ వాయిదా

**హైదరాబాద్:** భూ వివాదంపై సోమవారం హైకోర్టులో ఈనెల 24వ తేదీకి వాయిదా వేసింది. ఈ అంశం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని డివిజన్ బెంచ్ పేర్కొంది. ఈ కేసులో కౌంటర్, రిపోర్ట్ ఈనెల 24లోగా సమర్పించాలని న్యాయస్థానం ఆదేశించింది. హెచ్‌సీయూ భూముల వివాదంపై సుప్రీం కోర్టు, హైకోర్టులో విచారణ జరుగుతోంది. ఈ క్రమంలో హైకోర్టులో హెచ్‌సీయూ భూములపై విచారణ జరుగగా.. పలు అంశాలను కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సుప్రీం కోర్టులో కేసు విచారణ దశలో ఉన్నందున ఈనెల 24కు వాయిదా వేస్తూ తెలంగాణ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. 24 లోపు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు కౌంటర్ దాఖలు చేయాలని న్యాయస్థానం ఆదేశించారు. అలాగే స్టేటస్ రిపోర్టు ఫైల్ చేసేలా ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం తరపున న్యాయవాది తన వాదనలు వినిపించారు. దీంతో ఫేక్ వీడియో, ఫారెస్ట్ తగులబెట్టిన వీడియోలపై ఇప్పటికే గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. వాటికి సంబంధించి ఇన్వెస్టిగేషన్ రిపోర్టుపై పోలీసులే కౌంటర్ దాఖలు చేస్తారని ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టు తెలిపడంతో తదుపరి విచారణ 24కు వాయిదా వేసింది హైకోర్టు. మరోవైపు కంచ గచ్చిబౌలి భూములపై ఏఐని ఉపయోగించి కొన్ని సోషల్ మీడియాలో సర్క్యూలేట్ చేయడంపై గచ్చిబౌలి పోలీసులు కేసులు నమోదు చేశారు. అందులో భాగంగా బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు ఇచ్చారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ఏఐ ఉపయోగించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు క్రిశాంక్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు.



## సిఎం రేవంత్‌తో సింగపూర్ కాన్సుల్ జనరల్ భేటీ

హైదరాబాద్: జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని చెన్నైలోని సింగపూర్ కాన్సుల్ జనరల్ ఎడ్గార్ పాంగ్ మర్యాదపూర్వకంగా కలిసారు. వీరితో పాటు ఐటి సెక్రటరీ జయేశ్‌రంజన్ తదితరులు కూడా ఉన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో ఫ్యూచర్ సిటీ, స్కిల్ వర్సిటీ తదితర అంశాలను సిఎం ప్రస్తావించారు.

## ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మె

టీజీఎస్ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు




## వైభవంగా రామయ్య పట్టాభిషేకం

హైదరాబాద్:, భద్రాచలంలో శ్రీరాముల వారి మహాపట్టాభిషేకం అంగరంగ వైభవంగా జరిగింది. మిథిలా కళ్యాణ మండపంలో సీతరామచంద్రుడికి అర్చకులు పట్టాభిషేకం నిర్వహించారు. ఆదివారం భద్రాచాలంలో శ్రీసీతారాముల కళ్యాణం అత్యంగ కన్నులపండుగా జరిగింది. ప్రతీఏటా స్వాముల వారి కళ్యాణం అనంతరం మహాపట్టాభిషేకాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. శ్రీ రామ మహా పట్టాభిషేకంలో రాముల వారికి పట్టు వస్త్రాలను గవర్నర్ సమర్పించారు. పట్టాభిషేకంలో భాగంగా రాములవారికి పాదుకలను సమర్పించారు అర్చకులు. రాజదండం, రాజ ముద్రిక, రాజ ఖడ్గం, ఛత్రం, చామరలు, రామదాసు పచ్చల పతకాన్ని శ్రీరాముడికి అలంకరించారు. ఆపై ఆ రామయ్యకు కిరీటం ధరించారు. ఆ తరువాత వివిధ నదుల తీర్థాలతో సీతారమా చంద్రయ్య భగవనాడుకి అభిషేకం క్రతువును నిర్వహించారు అర్చకులు.





## సుప్రీంలో మిథున్ రెడ్డికి ఊరట

తదుపరి విచారణ వరకు అరెస్ట్ చేయవద్దు

పోలీసులకు సుప్రీం ఆదేశాలు

# లక్ష ఎకరాలు డిఫారెస్ట్‌పై నోరు మెదపరేం

పదివేల ఎకరాలు అమ్ముకుంటే ఏం చేశారు తెలంగాణకు రూపాయి సాయం కూడా చేయని బిజెపి

దమ్ముంటే తెలంగాణకు సాయంపై వైట్ పేపర్ రిలీజ్ చేయండి బిజెపి,

బిఆర్ఎస్ రెడూ ఒక్కగూటి పక్షులే

కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండిల తీరు దారుణం పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు



హైదరాబాద్: కేంద్ర ప్రభుత్వం తెలంగాణ తీరని అన్యాయం చేస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. 11ఏళ్లుగా ఎలాంటి సహాయసహకారాలు అందించడం లేదని అన్నారు. ఫెడరల్ వ్యవస్థను విస్మరించి తెలంగాణ పట్ల సవతితల్లి ప్రేమను చూపిస్తోందని అన్నారు. పదేళ్ల పాలనలో భారాస వేల ఎకరాలు అమ్ముకుంది. అప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. గత ప్రభుత్వ లక్ష ఎకరాలు డీఫారెస్ట్ చేస్తే ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో 20వేల ఎకరాల ప్రభుత్వ భూములు కరిగి పోతే కిషన్ రెడ్డి ఎందుకు మాట్లాడలేదన్నారు. 10వేల ఎకరాల భూములను కేసీఆర్, కేటిఆర్‌లు అమ్ముకుంటే కిషన్ రెడ్డి ఏమి చేసిండని అన్నారు. ఇప్పుడు 400 ఎకరాల గురించి మాట్లాడే బీజేపీ నాయకులు.. ఆనాడు లక్షల ఎకరాలు గత ప్రభుత్వం డి ఫారెస్ట్ చేస్తే.. కిషన్ రెడ్డి ఆనాడు ఎందుకు నోరు మేదపలేదన్నారు.నిధుల విడుదలలో చేస్తున్న అన్యాయానికి గాను కేంద్రంపై ఫైరయ్యారు. గత పదకొండేళ్లలో మోదీ సర్కారు తెలంగాణకు ఇచ్చింది సున్న అంటూ మండిపడ్డారు. ఇటీవల కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం జరిగిందన్నారు. మోదీ ప్రభుత్వం ఫెడరల్, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. డీలిమిటేషన్ జరిగితే దక్షిణాదికి తీవ్ర అన్యాయం జరుగుతుందని.. డీలిమిటేషన్ జరగకుండా ఉండేందుకు కోదండరాంతో కలసి నడుస్తామని ఆయన అన్నారు. భాజపా నేతలు తెలంగాణకు ఏం చేశారో చెప్పాలని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా 8 స్థానాల్లో గెలిస్తే.. కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చిన నిధులు మాత్రం సున్నా.. అని విమర్శించారు. దేశంలో రెండో స్థానంలో ఉన్న హైదరాబాద్ మెట్రో తొమ్మిదో స్థానానికి పడిపోయింది. మెట్రోకు నిధులు అడిగితే ఇవ్వడం లేదు. మూసీ పునరుజ్జీవానికి నిధులు అడిగితే రూపాయి ఇవ్వలేదు. విభజన చట్టంలోని హామీల గురించి కేంద్ర మంత్రులు ఏనాడైనా మాట్లాడారా? మతతత్వ రాజకీయాలను తెలంగాణ ప్రజలు సహించరు.



## మార్కెట్లో మండే మంటలు

భారీగా నష్టపోయిన సూచీలు

సెన్సెక్స్ 3వేలు...నిఫ్టీ వేయికి పైగా పాయింట్ల పతనం



## మద్యం అమ్మకాల జోరు

భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం



## మరోమారు వాతలు పెట్టిన కేంద్రం

గ్యాస్ ధర సిలిండర్‌కు రూ.50 పెంపు

పెట్రోల్‌పై ఎక్సైజ్ సుంకాలు అదనం

వేగుచుక్క

# మరోమారు వాతలు పెట్టిన కేంద్రం



న్యూఢిల్లీ: పెట్రోల్ ధరలతో పాటు, గ్యాస్ ధరలు భగ్గుమన్నాయి. సార్వత్రిక ఎన్నికలు ముగిసాక మరోమారు కేంద్రం వాతలు పెట్టింది. ధరలతో మరోమారు సామాన్యులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఇప్పటికే పెరిగిన ధరలతో కుదేలవుతున్న సగటు జీవిపై ధరమోత పడనుంది. వంట గ్యాస్‌పై ఒక్కో సిలిండర్‌పై రూ.50 పెంచింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ మంత్రి హరిదీప్ సింగ్ పూరీ సోమవారం న్యూఢిల్లీలో వెల్లడించారు. ఈ పెంపు ధర ఉజ్వల్ యోజన పథకం ద్వారా సిలిండర్ పొందుతున్న లబ్ధిదారులకు సైతం వర్తిస్తుందని స్పష్టం చేశారు. దీంతో 14.2 కేజీ ఎల్పీజీ సిలిండర్ ధర ప్రస్తుతం రూ. 803 ఉంటే.. ఇకపై దీని ధర రూ. 853 అవుతుందని తెలిపారు. అలాగే ఉజ్వల్ యోజన పథకం కింద అందుకొంటున్న సిలెండర్ ధర రూ. 503 నుంచి రూ. 553కు పెరిగిందని వివరించారు. ఇక ప్రతి 15 రోజులకు లేదా ఒక నెలకు.. ఈ ధరలపై సమీక్షిస్తామన్నారు. 2024, ఆగస్ట్ నుంచి ఇప్పటి వరకు 14.2 కిలోల సిలిండర్ ధరలు పెంచలేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇక పెట్రోల్, డీజిల్ ధరలను సైతం కేంద్రం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటర్‌కు ఏకంగా రూ. 2 మేర పెంచింది. ఈ ధరలు సోమవారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వస్తాయని స్పష్టం చేసింది. అయితే పెరిగిన ఈ పెట్రోల్, డీజిల్ ధరలు.. వాహనదారులపై పడవని కేంద్రం స్పష్టంగా పేర్కొంది. ఆ యా ధరలు ఆయిల్ కంపెనీలపై పడుతోందని వివరించింది. కేంద్రం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ జ్ సుంకాన్ని ఒక్కొక్కటి రూ. 2 చొప్పున పెంచుతున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నిర్ణయం భారతదేశంలోని ప్రధాన చమురు మార్కెటింగ్ కంపెనీల షేర్ ధరలలో గణనీయమైన తగ్గుదలకు దారితీసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ , భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ,హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ , దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తుల రిటైల్ మార్కెటింగ్, పంపిణీకి ప్రధాన భూమిక వహిస్తాయి. ఈ ప్రకటన తర్వాత, ఆయా ఆయిల్ కంపెనీల స్టాక్ ధరలు భారీగా తగ్గాయి. పెట్రోల్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 13 కు పెంచుతామని, డీజిల్‌పై లీటరుకు రూ. 10 కు పెంచుతామని ప్రభుత్వం ప్రకటించింది. పెరుగుదల లాభదాయకతపై ప్రభావం చూపుతుందంటే పెట్టు-బడిదారులు భావిస్తున్నారు. ఎందుకనే అధిక సుంకాలు సాధారణంగా వినియోగదారుల ఖర్చులను పెంచుతాయి. అదే సమయంలో డిమాండ్‌ను తగ్గించే అవకాశం ఉంది. ఈ చర్య స్టాక్ మార్కెట్‌లో మరింత అస్థిరతకు దారితీస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా పెట్రోలియం రంగంలో ప్రత్యక్షంగా పాల్గొన్న కంపెనీలకు. సుంకం పెంపు అంటే వినియోగదారులకు అధిక ఖర్చులు, ఇది ఇంధన డిమాండ్ తగ్గడానికి దారితీస్తుంది. ఇది ఇఈర, ఐఈర మరియు ఒక్షఈ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీల లాభదాయకతను ప్రభావితం చేస్తుంది. అందుకనే ఆయా కంపెనీల షేర్ ధరలు పడిపోయాయి.

# మార్కెట్లో మండే మంటలు



**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం భారీ నష్టాల్లో ముగిశాయి. మండే మంటలతో భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం మిశ్రమంగా మొదలయిన సెన్సెక్స్, నిఫ్టీ స్వల్ప నష్టాల్లో ప్రారంభం కాగా, బ్యాంక్ నిఫ్టీ, బ్యాంకెక్స్, ఫిన్ నిఫ్టీ స్వల్ప లాభాలతో మొదలయ్యాయి. అయితే అమ్మకాల ఒత్తిడి నేపథ్యంలో నిమిషాల వ్యవధిలో మార్కెట్లు పతనం ప్రారంభమైంది. అదే కొనసాగి చివరికి భారీ స్థాయిలో ఇండెక్సులు కింద పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లన్నీ నష్టాలు నమోదు చేయగా మదుపర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. మార్కెట్లు- ముగిసే వారాంతానికి సెన్సెక్స్ 930.67 పాయింట్లు-, నిఫ్టీ భారీగా 345.65 పాయింట్లు-, బ్యాంక్ నిఫ్టీ స్వల్పంగా 94.65 పాయింట్లు కోల్పోయాయి. అటు ఆసియా మార్కెట్లు కూడా నష్టాల్లో ముగిశాయి. జపాన్ నిక్కీ భారీగా 2.67 శాతం నష్టంతో ముగియగా, హాంకాంగ్ హాంగె సెంగ్ 1.55 శాతం నష్టంతో ముగిశాయి. ఈ క్రమంలోనే భారత స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. రికార్డు స్థాయిలో సెన్సెక్స్ 3వేల పాయింట్లు- పతనం కాగా.. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా పతనమైంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలతో పాటు అమెరికా స్టాక్ మార్కెట్లు రికార్డు స్థాయిలో పతనమయ్యాయి. మరో వైపు ఆసియా మార్కెట్లు సైతం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. హాంకాంగ్, చైనా మార్కెట్లు- దాదాపు 10శాతం పతనమ్యాయి. ఈ భయాలు దేశీయ మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రారంభంలోనే సెన్సెక్స్ 3వేల పాయింట్లుకుపైగా పతనమైంది. నిఫ్టీ వెయ్యి పాయింట్లకుపైగా తగ్గింది.ఏప్రిల్ 4న బీఎస్‌ఈలో జాబితా అయిన అన్ని షేర్ల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.4,03,34,886.46 కోట్లు- ఉండగా.. నేడు మార్కెట్లు ప్రారంభమైన కొద్దిసేపటికి రూ.3,83,95,173.56 కోట్లకు తగ్గింది. ప్రారంభంలోనే పెట్టుబడిదారుల మూలధనం రూ.19,39,712.9 కోట్ల సంపద ఆవిరైంది. సెన్సెక్స్‌లో భారతి ఎయిర్టెల్ మాత్రమే గ్రీన్ జోన్‌లో ఉంది. కానీ, కేవలం ఒకశాతం కంటే తక్కువగానే పెరిగింది. మరో వైపు ఇన్ఫోసిస్, టాటా మోటార్స్ భారీ నష్టాలను చవిచూశాయి. బీఎస్‌ఈలో 2289 షేర్లు ట్రేడవుతున్నాయి.

# ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్

హైదరాబాద్: ఆర్టీసీలో మరోమారు సమ్మె సైరన్ మోగనుంది. ఈ మేరకు కార్మిక సంఘాల జెఎసి నోటీసులు ఇచ్చింది. ఆర్టీసీ ఉద్యోగులకు నేటి వరకు జీతాలు పడలేదని ఆ సంస్థ జేఏసీ స్పష్టం చేసింది. మే 6వ తేదీ అర్ధరాత్రి నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టిసి జేఏసీ పేర్కొంది. మే 7వ తేదీ మొదటి డ్యూటీ నుంచి సమ్మెకు వెళతామని తెలిపింది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పేర్కొన్న అంశాలను వెంటనే నెరవేర్చాలి డిమాండ్ చేసింది. అంతకు ముందు ఆర్టీసీ యాజమాన్యానికి టీజీఎస్‌ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె నోటీసులు అందజేశారు. ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లోని బస్ భవన్‌లో సంస్థ ఎండీ వీసీ సజ్జనార్‌తో పాటు లేబర్ కమిషనర్‌ను కలిసి ఆర్టీసీ జేఏసీ నేతలు ఈ నోటీ-సులు అందజేశారు. ఆర్టీసీ జేఏసీ కార్మిక సంఘాల నేతల చర్చలు విఫలం కావడం వల్లే మే 7వ తేదీ నుంచి సమ్మెకు పిలుపునిచ్చామని వారు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఆర్టీసీ లాభాల బాటలో ఉందంటూ ఇప్పటి వరకు పీఆర్సీల ఊసే లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రి-టైర్ అయిన ఆర్టీసీ కార్మికులకు ఇప్పటి వరకు వేతనాలు సైతం చెల్లించలేదని వారంతా వాపోయారు. అటు- పీఆర్సీ లేదు.. ఇటు- జీతాలు సైతం లేవంటూ ప్రభుత్వంపై ఆర్టీసీ జేఏసీ నేతలు మండిపడ్డారు. ఇక ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేసి ఆర్టీసీ సిబ్బందితోనే నడిపించాలని సంస్థ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఇప్పటికే 40 వేల మంది కార్మికులు రోడ్డున పడ్డారని ఆర్టీసీ జేఏసీ నేతలు గుర్తు చేశారు. ఈ సమ్మె వ్యవహారంపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్, లేబర్ కమిషనర్‌కు రెండు సార్లు వినతి పత్రం సమర్పించినా.. వారి నుంచి కనీస స్పందన సైతం లేదని వారు తెలిపారు. ఇక లేబర్ జాయింట్ కమిషనర్ అయితే.. ఎలక్షన్ కోడ్ అంటూ తమ మాటను దాటవేశారని చెప్పారు. ఆర్టీసీని ప్రైవేటు పరం చేసే దిశగా ఓ కార్యక్రమం అయితే చాప కింది నీరులా కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని సంస్థ యాజమాన్యాన్ని ఆర్టీసీ జేఏసీ నేతలు హెచ్చరించారు. ఆర్టీసీ కార్మికులంతా మే 7వ తేదీ నుంచి ఉధృతంగా సమ్మె బాట పట్లనున్నట్లు జేఏసీ నేతలు స్పష్టం చేశారు.

# ఆక్వా రైతులు ఆందోళన చెందొద్దు

**విజయవాడ:** ఆక్వారంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర వ్యవసాయ, సహకారం, మార్కెటింగ్, పశుసంరక్షణ, డెయిరీ డెవలప్ మెంట్ మరియు ఫిషరీస్ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. ఆక్వారంగంలో రైతులు, సీడ్, ఫీడ్ వ్యాపారులు, ఎక్స్ పోర్టర్స్ ఈ నాలుగు రంగాలు అతి కీలకమని అన్నారు. ఈ సంక్షోభ సమయంలో నాలుగు విభాగాలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అమెరికా దిగుమతి సుంకాలను పెంచిన నేపథ్యంలో రైతులు, ఆక్వారంగ నిపుణులు, వ్యాపారవేత్తలు, మత్స్యశాఖ ఉన్నతాధికారులతో విజయవాడలోని ఓ ప్రైవేటు- హోటల్ లో సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిధులుగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, డిప్యూటి స్పీకర్ రఘురామ కృష్ణంరాజులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ కేవలం విదేశీ ఎగుమతులపైనే ఆధారపడకుండా, స్వదేశీ వినియోగం పెంచేలా పౌల్ట్రీలో నెక్ తరహాలో ఆక్వా రంగంలోనూ రొయ్యి ఉత్పత్తుదారులతో ఓ కమిటీ- వేసేందుకు ఆలోచన చేస్తున్నామని మంత్రితెలిపారు. అమెరికా సుంకాల కారణంగా తీవ్ర భయాందోళనలు చెందుతున్న ఆక్వా రైతులు- ఎగుమతిదారులు ప్రస్తుత పరిణామాలకు ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇతరమార్గాల ద్వారా ఆక్వారంగం కోలుకునే విధంగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమై పరిస్థితులను నిశితంగా సమీక్షిస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వానికి లేఖ




రాయడంతోపాటు-, ఎక్కువ మంది ఆధారపడిన ఈ రంగానికి అండగా నిలుస్తామన్నారు. రాష్ట్ర తలసరి ఆదాయంలో మత్స్య రంగం కీలకభూమిక పోషిస్తోందని... మన దేశం నుంచి అమెరికా వెళ్లే సముద్ర ఆహార ఎగుమతులపై 26 శాతం దిగుమతి సుంకం అమెరికా ప్రభుత్వం విధించడం కలవరపాటుకు గురిచేస్తోందని మంత్రి అన్నారు. ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచేందుకు వీలుగా ఇప్పటికే విద్యుత్తు సబ్సిడీ ప్రకటించిందని, ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50 పైసలకే అందించనున్నట్లు తెలిపారు. అమెరికా విధించిన సుంకాల ఉపద్రవాన్ని అవకాశంగా మలచుకుని ఎవరికీ ఎలాంటి నష్టం లేకుండా పరస్పర సహకారంతో ముందుకు వెళ్తామని ఉపసభాపతి రఘురామకృష్ణంరాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆరోగ్యానికి రొయ్యల వల్ల కలిగే మేలు గురించి విస్తృతంగా ప్రచారం చేయడంతోపాటు- ప్రతి ఒక్కరూ రొయ్యల వినియోగం పెంచేలా చేస్తే ఎగుమతులపై ఆధారపడాల్సిన అవసరం రాదన్నారు. రొయ్యలు తీసుకోవడం వల్ల గుడ్ కొలస్ట్రాల్ శరీరంలో చేరుతుం దని, తద్వారా ఆరోగ్యంకు మేలు జరుగుతుందన్నారు. ఆర్మీ మెనులో సైతం రొయ్యిని చేర్చే విషయమై కేంద్ర మంత్రిని కలిసి చర్చిస్తామన్నారు. వైరస్ వంటి ఇబ్బందులు మరింత పెరగకుండా రొయ్యలు కొనుగోలు జరిగేలా చూస్తామన్నారు. రాష్ట్రంలోని ఎగుమతిదారులు- ఇతర రాష్ట్రాల అసోయేషన్ ప్రతినిధులతో కలిసి కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే గద్దే రామ్మోహన్ రావు మాట్లాడుతూ రొయ్యల్లో ప్రోటీన్ ఎక్కువగా ఉంటుందని, ప్రోటీ-న్ ఫుడ్ ఆరోగ్యానికి మంచి చేస్తుందని,

ఈ విషయంపై వినియోగదారుల్లో అవగాహన కల్పిస్తే రొయ్య దేశీయ వినియోగం పెరుగుతందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆక్వా రంగంలో ఉపాధి అవకాశాలు ఎక్కువ అని ఈ రంగాన్ని ఆదుకుంటామన్నారు. ఎమ్మెల్యే వేగేశ్న నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ ప్రాసెసింగ్, ఎక్స్ ఫోర్ట్ వ్యాపారులు, హెచరీస్, ఫీడ్ వ్యాపారులు ఫండ్ ఏర్పాటు చేయడం వల్ల భవిష్యత్ బాగుందన్నారు. రొయ్యలు తినటం వలన కలిగే లాభాలు నిపుణులు, వైద్యుల అభిప్రాయాలను

సోషల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ఈ ఉపద్రవం నుంచి బయటపడే మార్గాలను ప్రభుత్వం కల్పించాలని పలువురు రైతులు కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆక్వా కల్చర్ డెవలప్ మెంట్ అథారిటీ- వైస్ ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డి, జీఎఫ్‌ఎస్టీ డైరక్టర్ సి. కుటుంబరావు, ఏపీఐఐసీ ఛైర్మన్ మంతెన రామారాజు, మత్స్యశాఖ కమిషనర్ రామశంకర్ నాయక్, ఆక్వా ఎగుమతిదారులు, ఉత్పత్తిదారులు, రైతులు తదితులు పాల్గొన్నారు.

# ఫేక్ వీడియోలతో దుష్ప్రచారం

హైదరాబాద్: కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. కృత్రిమమేధ సాయంతో నకిలీ వీడియోలు సృష్టించి ప్రచారం చేశారని పిటిషన్‌లో పేర్కొంది. ప్రభుత్వం తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది మేనక గురుస్వామి వాదనలు వినిపించారు. మొత్తం 400 ఎకరాలకు సంబంధించిన నకిలీ వీడియోలు, ఆడియో క్లిప్పింగ్స్ తయారు చేశారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. భూమిని చదును చేసే క్రమంలో బుల్డోజర్లను చూసి జింకలు, నెమళ్లు పారిపోతున్నట్లు నకిలీ వీడియోలు సృష్టించారని పిటిషన్‌లో పేర్కొంది. నకిలీ వీడియోలు సృష్టించిన వారిపై తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని ప్రభుత్వం న్యాయస్థానాన్ని కోరింది. పిటిషన్‌పై ఏప్రిల్ 24న వాదనలు వింటామని హైకోర్టు వెల్లడించింది. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పోలీసులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలో హెచ్‌సీయూ టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్‌తో, సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటితో చర్చించిన అనంతరం భట్టి ఈ నిర్ణయం తీసుకున్నారు.



జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయాల్సిందిగా న్యాయశాఖ అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. కొన్ని రోజులుగా కంచ గచ్చిబౌలి భూ వివాదంపై విమర్శలు చెలరేగుతున్న తరుణంలో తెలంగాణ సచివాలయంలో కీలక సమావేశం జరిగింది. మంత్రుల కమిటీతో ఉపాధ్యాయ సంఘం, పౌర సమాజ ప్రతినిధులు భేటీ అయ్యారు. మంత్రుల కమిటీలో మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్ బాబు, మీనాక్షి నటరాజన్ , వంశీ చంద్ రెడ్డి ఉన్నారు. క్యాంపస్‌లో పోలీసుల ఉపసంహరణ, నిషేధాజ్ఞల తొలగింపు చేయాలని ఈ సందర్భంగా ప్రతినిధుల సంఘం డిమాండ్ చేశారు. నిరసనలకు సంబంధించి పెట్టిన కేసులు ఉపసంహరించాలని, కస్టడీలో ఉన్న విద్యార్థులను విడుదల చేయాలని పౌర సంఘాలు డిమాండ్ చేశాయి. 400 ఎకరాల్లో నష్టం అంచనా, జీవవైవిధ్య సర్వేకు అనుమతి కోరుతూ విజ్ఞప్తి చేశారు. అయితే, సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం భూమిలో పోలీసుల బందోబస్తు కొనసాగుతుందని ఈ సందర్భంగా ప్రతినిధులకు మంత్రుల బృందం తెలిపింది. క్యాంపస్ నుంచి పోలీస్‌లను వెనక్కు తీసుకునే ప్రక్రియపై యూనివర్సిటీతో సంప్రదింపులు జరుపుతామని చెప్పారు. విద్యార్థుల కేసుల విషయం సానుభూతితో సమీక్షిస్తామని మంత్రులు బృందం హామీ ఇచ్చారు. అయితే, కోర్టు ఆదేశాల కారణంగా సర్వేకు అనుమతి ఇవ్వలేమని తేల్చి చెప్పారు. పరిస్థితులు అనుకూలిస్తే క్యాంపస్ సందర్శనకు సిద్ధమని మంత్రుల కమిటీ- ప్రతినిధుల బృందానికి తెలియచేసింది. సచివాలయంలో సమావేశం అనంతరం ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. విద్యార్థులపై కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు తీసుకోవాలని, దీంతో పాటు జ్యుడిషియల్ రిమాండ్‌లో ఉన్న ఇద్దరు విద్యార్థులపై కేసుల వాపసుకు ఆదేశాలిచ్చారు.

# సుప్రీంలో మిథున్ రెడ్డికి ఊరట

**న్యూఢిల్లీ:** వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట దక్కింది.. మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ కేసులో ఏపీ పోలీసులకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ పిటిషన్‌పై తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది.. మధ్యంతర రక్షణ కల్పిస్తూ సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇచ్చింది.. మిథున్ రెడ్డి తరఫున వాదనలు వినిపించారు సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి.. ఈ పిటిషన్‌పై జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్ ధర్మాసనం విచారణ జరిపింది.. కాగా, మద్యం అమ్మకాలపై సీఐడీ కేసులో ముందస్తు బెయిల్ కోరుతూ సుప్రీంకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.. ఏపీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేశారు మిథున్ రెడ్డి.. కాగా, మద్యం కొనుగోళ్ల వ్యవహారంలో ఆంధ్రప్రదేశ్ సీఐడీ నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ గత నెలలో హైకోర్టును ఆశ్రయించారు మిథున్‌రెడ్డి.. ఆ పిటిషన్‌పై విచారణ సమయంలో సీఐడీ తరుపు న్యాయవాది మద్యం విధానంపై దర్యాప్తు తొలిదశలోనే ఉందని హైకోర్టుకు తెలియజేశారు.. ఎంపీ మిథున్‌రెడ్డిని నిందితుడిగా పేర్కొనలేదని చెప్పుకొచ్చారు.. దీంతో, ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఏపీ హైకోర్టు డిస్మిస్ చేసింది.. మరోవైపు.. మరుసటి రోజునే ఏపీ సీఐడీ బృందాలు ఢిల్లీకి చేరుకున్నాయనే ప్రచారం జరిగిన తరుణంలో.. ఎంపీ మిథున్‌రెడ్డి సుప్రీంకోర్టులో ముందుస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేయడం.. ఆ పిటిషన్‌పై ఈ రోజు విచారణ జరగడంతో పాటు.. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డిని అరెస్ట్ చేయవద్దని ఆదేశాలు ఇచ్చింది సుప్రీంకోర్టు..

# మంగళగిరి ప్రజా సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకుంటాం

అమరావతి: మంగళగిరి ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్నా పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని మంత్రి లోకేష్‌కుమార్ అన్నారు. నారా లోకేష్ సోమవారం మంగళగిరి నియోజకవర్గంలో మూడో రోజు 'మన ఇల్లు... మన లోకేష్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. మంగళగిరి నియోజకవర్గానికి చెందిన కొలనుకొండ, ఉండవల్లి, ఇప్పటం గ్రామాలతో పాటు మంగళగిరి పద్మశాలి బజారుకు చెందిన మొత్తం 624 లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను మంత్రి నారా లోకేష్ అందజేస్తున్నారు. ఈ సంద్భంగా మంత్రి మాట్లాడుతూ.. కుప్పం కంటే ఒక్క ఓటైనా ఎక్కువ వస్తుందని చంద్రబాబుతో చేసిన ఛాలెంజ్ నిలబెట్టుకున్నానని అన్నారు. మంగళగిరి చేనేత సోదరులకు హ్యాండ్లూమ్ క్లస్టర్, స్వర్ణకారుల కోసం జేమ్స్ అండ్ జ్యువలరీ పార్క్ వస్తుందని, సులభంగా అయ్యే పట్టాలు ఈ ఏడాది ఇచ్చేస్తానని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పడుతుందని, అటవీ, ట్యాంక్ బండ్ ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడం చాలా కష్ట సాధ్యమని, అయినా మూడు సంవత్సరాల్లోపు ఇస్తామని , మొత్తం 7వేల మంది దరఖాస్తు చేసుకుంటే.. అందులో 4,000 మంది ఒక మంగళగిరి నియోజకవర్గంలో ఉన్నారన్నారు.

# అవును నేను కుక్కనే...కెసిఆర్‌కు విశ్వాసమైన కుక్కను

## కడియం వ్యాఖ్యలపై మండిపడ్డ పల్లా

జనగామ: అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటానని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. అంతేకానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంట నక్కను మాత్రం కాదని మాజీమంత్రి కడియం శ్రీహరికి స్పష్టంచేశారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వ్యాఖ్యలపై జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కౌంటరిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ దయతో గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఓ గుంట నక్క.. తనను బొచ్చు కుక్క అని విమర్శిస్తోందని అన్నారు. అవును నేను కుక్కనే.. నన్ను నమ్మిన కేసీఆర్‌కు విశ్వాసమైన కుక్కలా ఉంటా.. కానీ ఒక పార్టీలో గెలిచి అధికారం కోసం మరో పార్టీలోకి దుంకే నీలాంటి గుంటనక్కను మాత్రం కాను అంటూ సె-టైర్ వేశారు. బీఆర్ఎస్ రజతోత్సవాల్లో భాగంగా ఈ నెల 27వ తేదీన ఎల్కతుర్తిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి.. మండల పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన మీద నమ్మకం ఉంచి తనను గెలిపించిన ప్రజలు, నాయకులను కాపాడుకునేందుకు కాపలా కుక్కలా పనిచేస్తానని తెలిపారు. అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించడంలో, ప్రజల భూములను కాపాడటంలో రేసు కుక్కలా ఉండి పోరాడతానని పేర్కొన్నారు.

# అసెంబ్లీలో ఫూలే విగ్రహం ఏర్పాటు

## నేడు ఇందిరాపార్క్ వద్ద కమవిత దీక్ష

**హైదరాబాద్:** అసెంబ్లీ ఆవరణలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ మేరకు మంగళవారం నాడు ఇందిరాపార్క్ వద్ద దీక్ష చేపట్టనున్నారు. తెలంగాణ జాగృతి, యునైటెడ్ పూలే ఫ్రంట్ సంస్థలు సంయుక్తంగా నిర్వహించనున్న ఈ దీక్ష ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ఈ నేపథ్యంలో ఇందిరా పార్క్ వద్ద ఏర్పాట్లను సోమవారం నాడు తెలంగాణ జాగృతి నాయకులు నవీన్ ఆచారి, యూపీఎఫ్ కో కన్వీనర్ బొల్ల శివ శంకర్ పరిశీలించారు. బీసీల ఆత్మ బంధువు అయిన మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని అసెంబ్లీ ఆవరణలో ఏర్పాటు- చేయాలని డిమాండ్ చేస్తూ చాలాకాలం నుంచి ఎమ్మెల్సీ కవిత పోరాటం చేస్తున్న విషయం విదితమే. పలు సార్లు ధర్నాలు, దీక్షలు నిర్వహించడమే కాకుండా విగ్రహ ఏర్పాటు- ఆవశ్యకతపై పలు జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను రెండు సార్లు కలిసి వినతి పత్రాలు కూడా అందించారు. అయినప్పటికీ ప్రభుత్వంలో చలనం లేకపోవడంతో పోరాటాన్ని ఉధృతం చేశారు. విగ్రహ ఏర్పాటు-పై ఈ నెల 11న పూలే జయంతిలోగా స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాగా, ఇందిరా పార్కు వద్ద ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం బొల్ల శివ శంకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీల విషయంలో ప్రభుత్వం చిన్న చూపు తగదని సూచించారు. బీసీల ఆరాధ్య దైవమైన పూలే విగ్రహాన్ని చట్టసభల ఆవరణలో ఏర్పాటు- చేసి గౌరవించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ ను ప్రభుత్వం విస్మరిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నాయకత్వంలో పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. బీసీల అంశాలు, సమస్యలపై అనేక జిల్లాల్లో రౌండ్ టేబుల్ సమావేశాలను నిర్వహించామని, వివిధ రూపాల్లో ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నామని వివరించారు. బీసీలను మోసం చేస్తూ సహించేదే లేదని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవిత దీక్షకు వేలాది మంది ప్రజలు, బీసీలు తరలిరావాలని పిలుపునిచ్చారు.

వేగుచుక్క

# గురుకులాల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి.

## - అదనపు కలెక్టర్‌కు పిడిఎస్ యు వినతి.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, ఏప్రిల్ 7:**



బాసర జోన్ 2 పరిధిలోనీ నిజామాబాద్ జిల్లాలో గల కంజర మరియు ధర్మారం (బి) పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్ల అక్రమ నియామకాలపై, జోనల్ ఆఫీస్ కేంద్రంగా డిప్యూటేషన్ లో వచ్చిన ఔట్సోర్సింగ్ డీఈవో (డాటా ఎంట్రీ ఆపరేటర్) రంజిత్ అవినీతిపై విచారణ చేపట్టాలని పిడిఎస్ యు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కు వినతి పత్రం అందించారు.

ఈ సందర్భంగా పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ, గత నవంబర్ 2024 లో ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ టీచర్ల డిప్యూటేషన్ రద్దయినా కూడా కంజర పాఠశాలలో కంప్యూటర్ టీచర్ నాగరాజుని ఔట్ సోర్సింగ్ నుండి హానరోరియంలోకి మార్చి విద్యార్థులకు తీవ్రనష్టం చేస్తున్నారన్నారు. సంవత్సరం పైగా పాఠశాలకి గైర్హాజరు కావడం, వచ్చినా విద్యార్థులకు కంప్యూటర్ క్లాసులు బోధించకుండా, నిబంధనలను ఉల్లంఘిస్తూ సంవత్సరం తరువాత మళ్ళీ అదే పాఠశాలలో డిప్యూటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. డిప్యుటేషన్ అనుమతి ఇచ్చిన ప్రిన్సిపల్ పైన, అనుమతి ఇచ్చిన అధికారులపైన కూడా చర్యలు తీసుకోవాలని

డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిప్యూటేషన్ రద్దు అయినప్పటికీ నాగరాజును పనిచేసే పాఠశాలకు పంపించకుండా, మళ్ళీ అదే కంజర పాఠశాలలో నాగరాజు ని ఔట్ సోర్సింగ్ నుండి హానరోరియం కి మార్చి, నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడానికి అనుమతి ఎందుకు ఇచ్చారన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ సబ్జెక్ట్ బోధించకుండా అక్రమంగా అక్కడ కొనసాగుతున్న నాగరాజును వెంటనే విధుల నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనికి సహకరించిన బాన్సువాడ గురుకుల పాఠశాల నుంచి డిప్యూటేషన్ లో జోనల్ ఆఫీస్ లో పనిచేస్తున్న డీఈఓ రంజిత్ ను విధులనుంచి తొలగించాలని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ మధ్యకాలంలో గ్రూప్ 4 ఫలితాల తర్వాత గురుకుల విద్యాసంస్థల్లో జూనియర్ అసిస్టెంట్ల నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జోనల్ ఆఫీస్ ఉన్నటువంటి ధర్మారం (బి) పాఠశాలలో కూడా కొత్త ఉద్యోగులు రావడం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆ పదవిలో నుంచి వెళ్లాల్సి రావడం సహజమే అయిన ఇన్చార్జి ప్రిన్సిపల్ స్వలాభం కోసం అక్కడ ఉన్న అడిషనల్ డీఈవో ప్రవీణ్ ని కాపాడడం కోసం అక్కడే పనిచేస్తున్న కంప్యూటర్ టీచర్ పాఠశాలకి నాలుగు కిలోమీటర్ల దూరంలో తన నివాసం ఉన్నప్పటికీ, అపూర్వ మేడంని ఒక మహిళ అని కూడా చూడకుండా 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడ్కోల్ గురుకుల పాఠశాలకి పంపించడం అక్రమమైందన్నారు.

ఏఅక్రమాలు జరగకుండానే ఏ విధి విధానాలు లేకుండానే, అడిషనల్ డీఈఓ ప్రవీణ్ ని కంప్యూటర్ టీచర్ గా మార్చడం సొసైటీ విలువలకే విరుద్ధమైనదిగా భావించి దానికి కారణమైన ప్రిన్సిపాల్ ని, అనుమతి ఇచ్చిన పై అధికారులను తక్షణమే విదుల నుంచి తొలగించాలని, దీని వెనుక ఉండి నడిపించిన డిప్యుటేషన్ లో జోనల్ ఆఫీస్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ డిఈఓ రంజిత్ ని తక్షణమే విదుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.జోనల్ ఆఫీసుల్లో గ్రూప్ 4 ఉద్యోగులను నియమించాలని, జోనల్ 2 ఆఫీస్ లో పనిచేసే డీఈఓ(డాటా ఎంట్రీ ఆపరేటర్) రంజిత్ వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ప్రతిబిల్లుపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కంప్యూటర్ టీచర్లను విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠాలు బోధించని కంప్యూటర్ టీచర్లను విధులనుండి తొలగించాలన్నారు. పాఠశాల విద్యార్థుల నుండి సమస్యలను తెలుసుకోవడానికి, ప్రతి పాఠశాలలో సజెషన్ బాక్సును ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు నాయకులు భాను ప్రియ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జార్జ్ రెడ్డి" వర్ధంతి సభలను విజయవంతం చేయండి.

## - పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ పిలుపు.




**వేగుచుక్క న్యూస్, డిచ్ పల్లి, ఏప్రిల్ 7**

పిడిఎస్ యూ విద్యార్థి సంఘం వ్యవస్థాపకుడు కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సభలను ఈనెల 10 నుంచి 14 వరకు జరపాలని పిడిఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్నరపు రాజేశ్వర్ విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. తెలంగాణ యూనివర్సిటీ పిడిఎస్ యూ ఆధ్వర్యంలో సోమవారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ముందు జార్జ్ రెడ్డి 53 వర్ధంతి పోస్టర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కామ్రేడ్ జార్జ్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీలో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులపై జరుగుతున్న ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ దాడులకు వ్యతిరేకంగా, విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేశారని, జార్జ్ సమాజాన్ని అధ్యయం చేశారని, యూనివర్సిటీ లో గోల్డ్ మెడల్ అందుకున్న విద్యార్థి నాయకుడు జార్జ్ రెడ్డి అని అన్నారు. నేడు విద్యారంగంలో మనువాద భావజాలాన్ని ప్రవేశపెడు తున్నారని, యూనివర్సిటీ విద్యార్థుల మెదళ్లను కలుషితం చేసే పాఠ్యాంశాలను విద్యలో ప్రవేశ పెడుతున్నారని, విద్యా కాషాయకరణ వ్యతిరేకంగా, ప్రభుత్వ యూనివర్సిటీలలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం జార్జ్ రెడ్డి స్పూర్తి తో పోరాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తేయూ పిడిఎస్ యూ నాయకులు ప్రిన్స్, దేవిక, రవీందర్, హుస్సేన్, ఆకాష్, రాజు, హన్మాండ్లు, విజయ్, సాయి, రాము పాల్గొన్నారు.

# ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలి.




**విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ దాసరి చంద్రశేఖర్.**

**"సత్యశోధక్" విద్యార్థులకు ఛాంపియన్, జీనియస్ అవార్డులతో పాటు మెడల్స్ అందజేత.**

**వేగుచుక్క న్యూస్, సిరికొండ ఏప్రిల్ 7**

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలని, పాఠశాలలో నేర్చుకొన్న విషయ పరిజ్ఞానమే భవిష్యత్తు చదువులకు మూలమని సిరికొండ విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ దాసరి చంద్రశేఖర్ తెలిపారు. అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ వివిధ విభాగాలవార్షిక ఫలితాలలో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులకు సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఛాంపియన్, జీనియస్ అవార్డులతో పాటు మెడల్స్ లను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ, గణితమంటే భయాన్ని తొలగించి ఆసక్తిని పెంపొందించుటకు, సులభంగా తక్కువ సమయంలో గణిత సమస్యలను సాధించుటకు అబాకస్ మరియు వేదిక్ మ్యాథ్ దోహద పడతాయన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొంటూ సృజనాత్మకతో నవీన ఆవిష్కరణలకు ప్రయత్నించ లన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




## కలెక్టరేట్ లో ఉచిత అంబలి పంపిణీ కేంద్రం.



- ప్రారంభించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 07:**

తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీఓ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నెలకొల్పిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం లాంచనంగా ప్రారంభించారు. చల్లని తాగునీటితో పాటు ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం అభినందనీయమని టీఎన్జీఓ సంఘాన్ని అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు వివిధ పనుల కోసం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి కేంద్రం ఎంతో ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

# వారణాసిలో దారుణ ఘటన

## బాలిక కిడ్నాప్..వారంపాటు సామూహిక అత్యాచారం



**వారణాసి:** ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. 19ఏళ్ల బాలికను కిడ్నాప్ చేసిన దుండగులు ఆమెపై వారం రోజుల పాటు సామూహిక అత్యాచారానికి ఒడిగట్టారు. ఈ కిరాతక ఘటనలో మొత్తం 22 మంది నిందితులు కాగా.. ఆరుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మిగతా వారి కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. వారణాసికి చెందిన బాలిక మార్చి 29న స్నేహితుడి ఇంటికి వెళ్లేందుకు తన ఇంటి నుంచి బయల్దేరింది. గతంలో పలుమార్లు ఇలాగే వెళ్లినా.. సురక్షితంగా ఇంటికి చేరుకొనేది. కానీ, ఆరోజు తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఏప్రిల్ 4న కిడ్నాపర్లు ఆమెను ఓ రోడ్డులోని కూడలిలో మత్తు మందు ఇచ్చి వదిలి పెట్టగా..

సమీపంలోని తన ఫ్రెండ్ ఇంటికి ఎలాగో చేరుకుంది. దీంతో వారు ఆమెను ఇంటికి చేర్చారు. దీంతో తనపై జరిగిన దారుణాన్ని బాలిక తన తండ్రికి చెప్పడంతో కుటుంబ సభ్యులు ఏప్రిల్ 4న పోలీసులను ఆశ్రయించారు. పలుచోట్లకు తీసుకెళ్లి తనపై లైంగిక దాడికి పాల్పడ్డారని బాలిక చెప్పినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు అదేరోజు రాత్రి హుకుల్‌గంజ్, లల్లాపుర ప్రాంతాలకు చెందిన పలువురిని అరెస్టు చేశారు. నిందితుల్లో కొందరు మైనర్లు సైతం ఉన్నట్లు సమాచారం. ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగుతోందని వివరించారు.

# ఆకట్టుకున్న ఆర్మీ పారా గ్లైడింగ్ విన్యాసాలు.

## - పారామోటార్ ఎక్స్ పెడిషన్ యాత్రకు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, ఏప్రిల్ 07**

జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం ఆర్మీ అధికారుల నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 250వ ఏఓసీ కార్ప్స్ డే ను పురస్కరించుకుని సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ ఆధ్వర్యంలో పారా మోటార్ ఎక్స్ పెడిషన్ -2025 పేరుతో యాత్రను చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి ప్రారంభం అయిన ఈ యాత్ర ఆగ్రా, కాన్పూర్, ఝాన్సీ, సాగర్, జబల్పూర్, పుల్గాం ల మీదుగా సాగుతూ, సోమవారం సాయంత్రం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. ఈ యాత్రకు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీ.జీ కళాశాల మైదానంలో సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ లెఫ్టినెంట్ కల్నల్ అమృత్ నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు అలరింపజేశాయి. ఎన్.సీ.సీ క్యాడెట్లకు, యువతీ యువకులకు పారా గ్లైడింగ్ పట్ల ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తూ, ఆసక్తిని పెంపొందింపజేశారు.

ఈ యాత్రకు స్వాగతం పలికిన వారిలో డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, పోలీసు అధికారులు, ఎన్.సీ.సీ అధికారులు ఉన్నారు.






# దిల్‌సుఖ్ నగర్ పేలుళ్లపై నేడు తీర్పు



హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్ బాంబు పేలుళ్ల కేసులో మంగళవారంతెలంగాణ హైకోర్టు తీర్పు ఇవ్వనుంది. 2013లో దిల్‌సుఖ్‌నగర్‌లో పేలుళ్ల చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ పేలుళ్లలో 18 మంది మృతి, 130 మందికి గాయాలు అయ్యాయి. ఈ విషాద ఘటన నగర ప్రజలను భయభ్రాంతులకు గురిచేసింది. 2016లో ఫాస్ట్‌ట్రాక్‌కోర్టు యాసిన్ భత్కల్ సహా ఐదుగురికి ఉరిశిక్ష విధించింది. అయితే కింది కోర్టు తీర్పుపై ముద్దాయిలు హైకోర్టును ఆశ్రయించారు. ప్రధాన నిందితుడు రియాజ్‌భత్కల్ ఇప్పటికి పరారీలో ఉన్నాడు. ఈ జంట పేలుళ్లకు ప్రధాన కారకుడైన యాసిన్ భత్కల్ అని పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

# బిజెపి ఎమ్మెల్సీలకు సన్మానం.

## - పాల్గొన్న ఎమ్మెల్యేలు ధన్ పాల్, రాకేష్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్.

**వేగుచుక్క న్యూస్,ఉమ్మడి కరీంనగర్, నిజామాబాదు,**

ఆదిలాబాద్, మెదక్ జిల్లాల శాసనమండలి సభ్యులుగా సోమవారం ప్రమాణస్వీకారం చేసిన టీచర్ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ శాలువాతో సత్కారించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎమ్మెల్సీలను ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ మాట్లాడుతూ, తెలంగాణాలో బిజెపి అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ మోసపూరిత పాలన అంతనికి ఇది ఆరంభం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీలు, హామీలు మరిచి మోసపురితంగా వ్యవహారిస్తుందని, మేధావులు, పట్టభద్రులు, టీచర్స్ అందరు ఏకం అయ్యి తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణాలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా బిజెపి పార్టీ ముందుకు పోతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న దుష్ప్రచారానికి ప్రజలే బుద్ది చెప్తున్నారని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం తెలంగాణ ప్రజలందరు గమనిస్తున్నారని, సమయం వచ్చినప్పుడు రెండు పార్టీలను బొంద పెట్టడం ఖాయం అన్నారు.







# మద్యం అమ్మకాల జోరు

## భారీగా పెరిగిన తెలంగాణ ఆదాయం



**హైదరాబాద్:** తెలంగాణలో మద్యం అమ్మకాల జోరుతో ఆబ్కారీ శాఖకు భారీగా ఆదాయం సమకూరింది. గత సంవత్సరంతో పోలిస్తే ఏడు శాతం మద్యం అమ్మకాలు పెరిగినట్లుగా అధికారులు వెల్లడించారు. 2024-25లో శాఖకు 34,600 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొత్త మద్యం దుకాణాల కోసం ధరఖాస్తుల రూపంలో ఆదాయం రూ. 264.50 కోట్లు వచ్చిందని తెలిపారు. 2024-25 సంవత్సరంలో పన్నుల రూపంలో రూ. 7000 కోట్ల సొమ్ము వచ్చిందని వెల్లడించారు. 2024-25లో సంవత్సరంలో 531 లక్షల కేసుల బీర్ల అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరంతో పోలిస్తే బీర్ల అమ్మకాల్లో 3 శాతం తగ్గుదల కనిపించిందని తెలిపారు. బీర్ల కంపెనీలు 15 రోజుల పాటు- సరఫరా నిలిపి వేయడంతో తగ్గుదల కనిపించింది. బీర్ల ధరలు పెంచడంతో బీర్ల అమ్మకాలు కొద్దిమేర తగ్గిపోయాయి. 2024-25 అర్థిక సంవత్సరంలో 2 శాతం లిక్కర్ సెల్స్ పెరిగాయి. గతంతో పోలిస్తే ప్రతి సంవత్సరంలాగ తెలంగాణలో మద్యం అమ్మకాల్లో పెరుగుదల కనిపించిందని అధికారులు తెలిపారు.



# సేతుపతి సరసన?

తన తదుపరి చిత్రం కోసం విజయ్ సేతుపతిని ఎంపిక చేసుకుని ఆశ్చర్య పరిచిన పూరి జగన్నాధ్... ఇప్పుడు మరో టాలెంటెడ్ నటిని తన ప్రాజెక్ట్ లోకి తీసుకున్నారని తెలు స్తోంది. అందానికి, అభినయానికి కేరాఫ్ అడ్రెస్ అయిన టబు.. పూరి చిత్రానికి సైన్ చేసిందని సమాచారం!!

# వారియర్ గర్ల్‌ఫ్రెండ్

'ది గర్ల్ ఫ్రెండ్'గా సినీ ప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతోంది నటి రష్మిక. ఆమె ప్రధాన పాత్రలో నటించిన ఈ నాయికా ప్రాధాన్య చిత్రాన్ని రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. అల్లు అరవింద్ సమర్పణలో ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించారు. దీక్షిత్ శెట్టి హీరో. ఈ సినిమా త్వరలో థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం రష్మిక పుట్టినరోజు సందర్భంగా ఆమె కొత్త పోస్టర్‌తో పాటు "రేయి లోలోతుల సితార" అంటూ సాగే పాట టీజర్‌ను విడుదల చేశారు. ఆ కొత్త పోస్టర్‌లో రష్మిక కత్తి, గన్‌తో వారియర్ లుక్‌లో కనిపించిన తీరు ఆసక్తి రేకెత్తించింది. "బలమైన భావోద్వేగాలు నిండిన అందమైన ప్రేమకథతో రూపొందిన చిత్రమిది. నిర్మాణానంతర పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలో విడుదల తేదీని ప్రకటిస్తాం" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి సంగీతం: హేషమ్ అబ్దుల్





# ఎన్టీఆర్‌తో పాట.. ఒత్తిడిగా ఉంది: హృతిక్

తనకెంతో ఇష్టమైన సహనటుడు కథానాయకుడు ఎన్టీఆర్ అన్నారు బాలీవుడ్ హీరో హృతిక్ రోషన్. ప్రస్తుతం వీళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'వార్ 2'. అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాని యశ్ రాజ్ ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇది ప్రస్తుతం ముగింపు దశ చిత్రీకరణలో ఉండగా.. దీనికి సంబంధించి కొన్ని ఆసక్తికర విశేషాల్ని హృతిక్ రోషన్ ఓ వేడుకలో పంచుకున్నారు. "ఈ చిత్రంలో భాగమైనందుకు నాకెంతో గర్వంగా ఉంది. ఒక్క పాట మినహా చిత్రీకరణ దాదాపు పూర్తయింది. త్వరలో చేయనున్న ఆ పాట నాకు.. ఎన్టీఆర్‌కు మధ్య ఉండనుంది. దాని విషయంలో కొంచెం ఒత్తిడిగా ఉంది. ఎందుకంటే తారక్ గొప్ప నటుడు. ఆ పాటని నేను బాగా చేస్తానని ఆశిస్తున్నా. ఈ 'వార్ 2' పార్ట్:1 కంటే భారీగా.. మరింత అద్భుతంగా ఉండనుందని ప్రేక్షకులకు మాటిస్తున్నా. ఆగస్టు 14న ఈ చిత్రాన్ని చూసేందుకు నేనూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నా" అని హృతిక్ తెలిపారు. ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్‌లో హృతిక్ రా ఏజెంట్ మేజర్ కబీర్‌గా కనిపించనుండగా.. వీరేంద్ర రఘునాథ్ అనే మరో శక్తిమంతమైన పాత్రలో ఎన్టీఆర్ కనిపించనున్నట్లు సమాచారం.



# 'ముత్తయ్య' సినిమా కల

వయసు ఏడు పదులు. సినిమాల్లో నటించాలనేది కల. ఆ వయసులో తన కలని నెరవేర్చుకోవడం కోసం ఆ వృద్ధుడు చేసిన ప్రయాణం ఎలా సాగిందో తెలియాలంటే 'ముత్తయ్య' చూడాల్సిందే. త్వరలోనే ఈటీవీ విన్‌లో ప్రదర్శితం కానున్న ఈ సినిమాకి భాస్కర్ మౌర్య దర్శకత్వం వహించారు. వంశీ కారుమంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు. 'బలగం', 'బాపు' చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న కె.సుధాకర్ రెడ్డి, అరుణ్ రాజ్, పూర్ణచంద్ర, మౌనిక బొమ్మ కీలకపాత్రలు పోషించారు. కామెడీ డ్రామాగా తెరకెక్కిన ఈ చిత్రం పలు చిత్రోత్సవాల్లో ప్రదర్శితమై పురస్కారాల్ని సొంతం చేసుకుంది. నిర్మాతలు మాట్లాడుతూ "కంటెంట్ ప్రధానంగా సాగే ఓ గొప్ప చిత్రమిది. ఓ వృద్ధుడి కలని.. ఆ కల కోసం చేసిన ప్రయాణాన్ని ఎంతో స్ఫూర్తిదాయకంగా తెరపైకి తీసుకొచ్చారు దర్శకుడు భాస్కర్ మౌర్య. అసోసియేట్ నిర్మాత హేమంత్ కుమార్, ఛాయాగ్రాహకుడు, సహనిర్మాత దివాకర్ మణి చక్కటి సహకారం అందించారు. ఈటీవీ విన్ ఎన్నో క్లాసిక్ సినిమాల్ని స్ట్రీమింగ్ చేసింది. ఈ వేసవి చివర్లో 'ముత్తయ్య' ఈ వేదికపై సందడి చేస్తుంద"ని తెలిపారు. ఈ చిత్రానికి సంగీతం: కార్తీక్ రోడ్రిగ్జ్.



# ప్రియమారా.. మౌనాల చాటు మాటలే తెలియదా!

ప్రదీప్ మాచిరాజు, దీపికా పిల్లి జంటగా నితిన్ - భరత్ సంయుక్తంగా తెరకెక్కించిన చిత్రం 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి'. మాంక్స్ అండ్ మంకీస్ సంస్థ నిర్మించింది. సత్య, మురళీధర్ గౌడ్, వెన్నెల కిశోర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈ నెల 11న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ చిత్ర నాలుగో గీతాన్ని శనివారం విడుదల చేశారు. "ప్రియమార.. మౌనాల చాటు మాటలే తెలియదా" అంటూ సాగిన ఈ మెలోడీ పాటకు రధన్ స్వరాలు సమకూర్చగా.. రాకేందు మౌళి సాహిత్యమందించారు. శరత్ సంతోశ్, లిప్సిక సంయుక్తంగా ఆలపించారు. పాటలో ప్రదీప్ - దీపిక కెమిస్ట్రీ ఆకర్షణగా నిలిచింది. "వినూత్నమైన ప్రేమకథతో రూపొందిన కుటుంబ కథా చిత్రమిది. వినోదంతో పాటు కథలోని మలుపులు అందర్నీ అలరిస్తాయి" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి కూర్పు: కోదాటి పవన్ కల్యాణ్, ఛాయాగ్రహణం: ఎంఎన్ బాలరెడ్డి.

# అక్షయ్ ఖన్నా అరంగేట్రం

ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్ (PVCU)ను ప్రేక్షకులను పరిచయం చేసిన 'హను-మాన్' పాన్-ఇండియా విజయం తర్వాత, ఈ ఫ్రాంచైజీలోని మూడవ ప్రాజెక్ట్ "మహాకాళి". PVCUలో కొత్త అధ్యాయానికి నాంది పలుకుతుంది. RKD స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ చిత్రం లేటెస్ట్ అప్‌డేట్ ఏమిటంటే, ఇటీవల 'చావా'లో తన పవర్ ఫుల్ నటనతో చెరగని ముద్ర వేసిన బాలీవుడ్ స్టార్ అక్షయ్ ఖన్నా "మహాకాళి" తారాగణంలో చేరబోతున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడి కానున్నాయి!!

